# సంక్షిప్తవార్తలు

2021 మార్చి 9వ తేదీ మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా చేబ్రోలు మండలంలో యున్న కురెళ్లగూడెం క్రీస్తుసంఘము సువార్తికుల సదస్సును ఏర్పాటు చేసిరి. అక్కడ అనేక సంవత్సరములుగా సహోదరులు బుర్రే యోహాను గారు సువార్తచాటుచు సంఘము నడిపించుచున్నారు. ఆ సదస్సుకు పశ్చిమగోదావరి నుండి అనేకమంది సువార్తికులు హాజరై ఉదయము నుండి సాయంత్రము వరకు గొప్ప ఆత్మీయసహవాసమును, ఒండొరుల నుండి ప్రోత్సాహమును పొందగల్గిరి. ఆ సదస్సులో సోదరులు రిక్కీగూటం, కె. ఎలీషా (కాకినాడ), పండ్రాన దయాకర్ (అనకాపల్లి) గార్లు చక్కటి వాక్యపరిచర్య చేసిరి.

కురెళ్లగూడెంలో ఇంచుమించు 30 సంవత్సరముల నుండి క్రీస్తుసంఘము పనిచేయుచున్నది. అక్కడ బుర్రే యోహాను గారు కాకినాడ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్‌లో చదివిన తరువాత సంఘమును స్థాపించి, నమ్మకముగా పనిచేయుచున్నారు. ఇంచుమించు 20 సంవత్సరముల క్రితము జాషువాగూటం గారు అక్కడ మంచి చర్చి బిల్డింగ్‌ను నిర్మించిరి. బుర్రే యోహాను గారు మంచి వక్త. ఆత్మల విషయమై ఆసక్తిగలవాడు. ఆయన భీమడోలులోను, పరిసరప్రాంతములలోను ఎక్కువగా హిందువులు మధ్య పరిచర్య చేయుచున్నారు.

రిక్కీ గూటం గారు ఆయా గ్రామములు దర్శించి సువార్త కూటములు జరిపించుటలో, వాక్యపరిచర్య చేయుటలో ఎక్కువ కాలము గడుపుతున్నారు. అనాథ బాల బాలికలకు విద్యనభ్యసింపజేయుట, వృద్ధులను, రోగులను ఆదుకొనుటలో ఆయన ఎప్పుడు ముందు వుంటారు.

2021 మార్చి 23వ తేదీ మంగళవారం కాకినాడ సత్యవాణి క్రీస్తు సంఘ ఆలయములో మరొక సువార్తికుల సదస్సు జరిగెను. ఆ సదస్సుకు పరిమితి సంఖ్యలో మాత్రమే సువార్తికులు ఆహ్వానించబడిరి. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి సువార్తికులు హాజరై బైబిలు నుండి లోతైన విషయములు విశ్లేషించబడుటలో పాల్గొనిరి. సోదరులు కె. ఎలీషా గారు, పండ్రాన దయాకర్ గారు, రిక్కీగూటం గారు వాక్యపరిచర్య చేసిరి. వచ్చినవారందరికీ మంచి భోజనం ఏర్పాటు చేయబడెను. సదస్సు ముగిసిన తరువాత అందరూ సంతోషముతో తమ యింఢ్లకు తిరిగి ప్రయాణమైరి.

2021 మార్చి 25వ తేదీన రాబిన్ గూటం, రేచెల్ దంపతుల రెండవ కుమారుడు జోర్డాన్ రోయస్ గారి మొదటి జన్మదిన వేడుక ఘనముగా కాకినాడలోని వెంకీ రెసిడెన్సీలో జరిగించబడెను. స్థానిక సంఘస్థులు పట్టణ ప్రముఖులు, బంధువులు మిత్రులు అనేకులు హాజరై ఆ సంతోషములో పాల్గొనిరి. ఆరోజు చిన్న పిల్లలకు మ్యాజిక్ షో ఏర్పాటు చేయబడెను. చిన్నపిల్లలందరు బహుగా ఆనందించిరి. జోర్డాన్ రోయస్ గారు గతసంవత్సరం కరోనా లాక్‌డౌన్ సమయంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో జన్మించిరి. అటు తరువాత ఒక నెలవరకు ఆ బిడ్డను చూచుటకు వైద్యులు కరోనా భయం వలన ఎవరికీ అనుమతి ఇయ్యలేదు. వందలాదిమంది వాట్సాప్ ద్వారా, ఫోన్ కాల్స్ ద్వారాను ఆ బాలునికి శుభాకాంక్షలు తెలిపిరి.

సత్యవాణి స్కూల్ ఆఫ్ ఎవాంజలిజమ్ నిరాటంకముగా ఆన్‌లైన్‌లో జరుగుచున్నది. తదుపరి బ్యాచ్ ఏప్రియల్ 5వ తేదీన ప్రారంభింపబడును. దానిలో చేరి వాక్యమును నేర్చుకొనదలచిన వారు **98489 98547** కు ఫోన్ చేసి వివరములు తెలిసికొనగలరు.

**RNI Regd. No. 69973/98**
**Postal Regd. No. AP/KD-02/2021-2023**

**సత్యవాక్కు**
పోస్టుబాక్సు - 80
కాకినాడ - 533001
ఆంధ్రప్రదేశ్

ప్రచురణ తేది : ప్రతీ నెల 9వ తేదీ
పోస్టు చేయు తేది : ప్రతీ నెల 15వ తేదీ

ఎడిటెడ్ & పబ్లిష్డ్ బై జాషువా గూటమ్. ప్రింటెడ్ బై హిమ్ ఎట్ సత్యవాణి పబ్లికేషన్స్, సాంబమూర్తి స్ట్రీట్, కాకినాడ - 533004